# ఇంట గెలవాలి

– డా. ముక్తేవి భారతి

''చింటూ తొందరగా రా. మళ్ళా నిద్ర పోతావు'' అరుస్తోంది సుమిత్ర తన బెడ్రూమ్‌లోనుంచి.

''వస్తానుండూ'' అంత గట్టిగానూ అరిచి ''తాతయ్యా! నిన్న ఒక గోలీ, ఈ రోజు ఒక గోలీ. రెండివ్వాలి నువ్వు'' అన్నాడు చింటూ గబగబా ఉప్పు కప్పూరంబు పద్యం అప్పగించేసి. తాతయ్య గూట్లో దాచిన రెండు గోలీలు తీసి చింటూ చొక్కా జేబులో వేసాడు. తుర్రుమని తల్లి దగ్గరకు పరుగెత్తాడు చింటూ.

గోలీలు, చాక్లెట్లు, జెమ్సు, పతంగులు... ఇలాంటివెన్నో తాతగారి దగ్గరుంటాయని వాడికి తెలుసు. ఈమధ్య రాఘవయ్య రిటైరయ్యాడు. ఏం చేయాలీ అని ఎంత ఆలోచించినా దారి కనబడలేదు. మళ్ళా ఉద్యోగం! అబ్బా బోర్. మరి ఎదురుగా ఇంట్లో నలుగురు చిన్న పిల్లలు, మోయలేని బరువును భుజాన మేస్తూ కనిపించారు. ఉక్కిరిబిక్కిరిగా అన్నం నోట్లో కుక్కి ''బస్సు వచ్చేస్తోంది పద'' అని నాలుగేళ్ళ పసివాడిని కంగారు పెట్టేస్తున్న తన కోడలు కనిపించింది.

వెంటనే బుర్రలో ఓ మెరుపు మెరిసింది.

ఈ పిల్లలందరినీ దగ్గర కూచోబెట్టుకుని పద్యాలు, పాటలు, దేశభక్తి గేయాలు నేర్పితే ఎంత బావుంటుందో? ఈ స్కూళ్ళు మమ్మీ, డాడీ నేర్పుతాయి. హాయ్, హలో నేర్పుతాయి. అంతే! అనుకున్నాడు రాఘవయ్య.

తన చిన్నతనం, సెలవుల్లో తాతగారి ఊరు వెళ్ళడం వెంటనే మనసులో మెదిలింది. పదిమంది మనుమలు ఆపెయ్యేరులో కలిసేవారు. ఊరి కరణం తాతగారు. ఇంటి ఎదురుగా చెరువు. చెరువులో తామర పూలు. ఇంట్లో పెద్ద పెరడు. ఆ పెరటి నిండా పూల మొక్కలు, పాదులు, పొట్లకాయలు, ఆనపకాయలు, బెండకాయలు, చిన్న పందిరిపైన దొండకాయలు... అబ్బా! పిన్ని పిల్లలు, మామయ్య పిల్లలు, పెద్దనాన్నగారి మనుమలు...ఎంత సందడో! ఆ వేసవి సెలవుల్లో అన్నాలు తిని డాబామీద పక్క వేసుకునేసరికి తాతయ్య వచ్చేవాడు. వేమన శతకం, సుమతీ శతకం పద్యాలు నేర్పించేవాడు. ఎవరు రేపు సాయంత్రానికల్లా మూడు పద్యాలు అప్పగిస్తే వాళ్ళకి మూడు గోళీలో, లేకపోతే జంతికలో, లేకపోతే అరిసెలో... ఇలా ఏదో వంకని పిల్లలందరికీ సెలవుల్లో పద్యాలు నేర్పించారు. ఎక్కాలు పైనుంచి కిందకి, కిందనుంచి పైకీ అప్పగిస్తే పెన్సిలు, నలభై పేజీల నోట్సు ఇచ్చేవాడు. ఆ రోజులేవీ? ఆ బాల్యం ఏదీ? రాఘవయ్య తన రిటైర్‌మెంట్ ఇలా సద్వినియోగం చేయాలనుకున్నాడు.

అయితే,

''ఎంతసేపూ ఉప్పుకప్పురంబు, చెప్పులోని రాయి కాదు నువ్వు నేర్చుకోవాల్సింది. ముందు ఆ సైన్సు పాఠం చదువు'' అరుస్తోంది కోడలు చింటూని దగ్గర కూర్చోబెట్టుకుని పుస్తకాలు చూస్తూ.

వినిపిస్తోంది రాఘవయ్యకు.

చేతిలో గోళీలు అటూ ఇటూ తిప్పుతున్నాడు చింటూ. వాడి మనసింకా ఆటమీదే వుంది.

''ఇదిగో నీకే. ఇప్పుడే చెప్తున్నా. ఆదివారంరోజున తప్ప నువ్వు తాతయ్య గదికి వెళ్ళావంటే నీ పని చెప్తా'' బుగ్గ గిల్లింది. వాడు కెవ్వుమన్నాడు.

''ఈ హోంవర్కులు చేయించలేక విసుగొస్తోంది. తాతయ్యతో ఆడుకుంటుంటే ఎలా? ఆయనంటే రిటైరై ఇంట్లో కూర్చున్నారు. నువ్వు స్కూలుకి పరుగెత్తవద్దు'' పుస్తకాల సంచీ, టిఫిన్ బాక్సూ కొడుకు చేతికిస్తూ అంటోంది. అదీ వినిపిస్తోంది రాఘవయ్యకి. ఎదురుగా గూట్లో గోలీలు, పతంగులు కనిపిస్తున్నాయి. వీధిలో బస్సు ఆగడం, చింటూ పరుగెత్తి బస్సెక్కడం అయిపోయింది.

''అంటే, తను రిటైరయ్యాడు కనుక తనకి టైమ్ సెన్స్ లేదా? పసివాడు పదినిముషాలు తా... కొస్తే కొంప మునిగిపోతుందా? ఛీ... ... వులూ, వెర్రి పెంపకాలూ'' రాఘవయ్య ... గదిలో అటూ ఇటూ తిరిగాడు.

ఎన్నో ఏళ్ళుగా అలవాటైన రొటీన్ ఒక్కసా... చేయడం కష్టమే. అయినా అలవాటు చేసుకో...

''ఇదిగో రాజ్యం, స్నానానికొస్తున్నా!'' అన్నా...

అంటే వెంటనే తువ్వాలు స్నానం గదిలో పెట్టా... మంచంమీద పంచె, బనీను సిద్ధంగా వుంచా... పది నిముషాలు పూజ చేసుకుని నాలుగు మె... కులు తిని బయల్దేరాలి ఆఫీసుకి. అదీ పద్ధతి. ఇప్పుడు...?

''ఉండండి. తొందరేమిటి? చిన్నబ్బాయి తొందరగా యూనివర్శిటీకి వెళ్ళాలిట. పైగా బుజ్జిదానికి తలంటి స్నానం చేయించాలి. ఇప్పుడు మీకేం తొందర?'' అంది వంటింట్లోంచి రాజ్యం.

రాఘవయ్య మాట్లాడకుండా పడక్కుర్చీలో పడుకుని పేపరు తిరగేస్తున్నాడు.

అవును, తను రిటైరయ్యాడు. తనకి దేనికీ తొందర లేదు. బస్సు మిస్సవడంలేదు, ఆలస్యానికి అక్షింతలు లేవు. వెరీగుడ్. మధ్యాహ్నం ఒంటిగంటకి స్నానం చేస్తాను. అంతే రాఘవయ్య ఆ పడక్కుర్చీలో పడుకోగానే నిద్ర వచ్చేసింది.

ఇంట్లో పనులు చేసుకుంటున్నారు కోడలు, అత్తగారు. ఎదురుగా కిటికీలోంచి ఎండ ముఖాన పడుతుంటే చటుక్కున లేచాడు రాఘవయ్య. గడియారం పదకొండు గంటలు కొట్టింది.

''ఏమిటీ పగటి నిద్ర? ఛీ...ఛీ...రాజ్యం'' ఓ కేక పెట్టాడు.

నెమ్మదిగా తడి చేతులు చీరకొంగుకి తుడుచుకుంటూ వచ్చింది ఇల్లాలు.

''నిద్ర పోతుంటే లేపక్కర్లేదా. ఎంతయిందో చూసావా. స్నానం లేదూ, జపంలేదు'' అన్నాడు చిరాగ్గా.

''ఏమిటీ గొడవ? టైముతో మీకేం పని?'' అంది.

''అంటే?''

''అదే...రిటైరయ్యాకయినా హాయిగా, విశ్రాంతిగా మీరుండి మమ్మల్ని ఉండనీయండి బాబూ'' అంది ఆవులిస్తూ.

రాఘవయ్య కోపంగా లేచాడు.

రిటైరయితే?

''మీకేం తొందర? ఆ పసివాడ్ని స్నానం చేయనీయండీ' అంటూ తనని వెనక్కు నెట్టేసి మనువడిని స్నానానికి తోస్తోంది నాయనమ్మ.

''మీ తాతయ్యకు తెలియదు ఇప్పటి హోంవర్కులు అవీ'' అంటూ విసుక్కుంటూ కొడుక్కి లెక్కలు చెప్తోంది కోడలు.

''మీరు ఆ పద్యాలు, పాటలు వాడికి నేర్పకండి. వాడు ఇవి నేర్చుకుని అసలు పాఠాలు వదిలేస్తాడు. వాడు ముఖ్యంగా సైన్సు, ఇంగ్లీషు బాగా నేర్చుకో

వాలి'' అంటాడు నెమ్మదిగా కొడుకు తన నాలుగేళ్ల కొడుకు చదువు విషయం మాట్లాడి.

అంటే, ఆ పసివాడికి ఏం నేర్పాలి? ఇప్పుడే కంప్యూటర్, చంద్రమండల యాత్ర గురించి నేర్పాలి కాబోలు! సరే... అవును తను రిటైరయ్యాడు! అయితే?

అంటే, తను ఎప్పుడయినా స్నానం చేయవచ్చుట, చేయకపోయినా ఫర్వాలేదుట. భోజనం తొందరలేదుట. ఇంట్లో అందరి పనులు అయ్యాక తినొచ్చుట!

తను పాతకాలపు మనిషట. ఈ ఇంగ్లీషు మీడియం స్కూళ్లలో నేర్పే ఘోరమైన చదువు చెప్పడం తనకి రాదుట. అందుకు మనుమడికి హోంవర్క్ చేయించ లేడుట!

ఆహా! ఏమి విచిత్రం?

ఇంట్లో కొడుకో, కోడలో అలా అనుకుంటే పోన్లే వాళ్ళముఖం అనుకుంటాడు. కానీ తన భార్య రాజ్యం కూడా అదే అంటుందేమిటి?

అంటే, రిటైరైనవాడు సర్వసంగ పరిత్యాగిలా ఉండాలా? రాఘవయ్యకి కోపం కట్టలు తెంచుకుంది.

ఇన్ని ఏళ్ళు కష్టపడి సంపాదించి ఈ కుటుంబాన్ని పోషించి, చదువులు చెప్పించి పెళ్లిళ్ళుచేసి...రాఘవయ్యకి వెంటనే నవ్వొచ్చింది.

అంటే, ఎవరికోసం, ఎవర్ని ఉద్ధరించడానికి? అన్నీ నీవే, అన్నీ నీకోసమే చేసుకున్నావు అంటారు!

● ● ●

గడియారం సాయంత్రం ఆరుగంటలు చూపించింది. మనసు చాలా వికలంగా వుంది.

గబగబా డ్రెస్ చేసుకున్నాడు. రెండు వీధుల వెనుక గుడి వుంది. అక్కడికెళ్లి కూచోడం అలవాటయింది ఈమధ్య రాఘవయ్యకు. గుడిలో ఎక్కువ మంది లేరు. ఆంజనేయస్వామికి మూడు ప్రదక్షిణలు చేసి మెట్లమీద కూచుని ఎవరి కోసమో వెతుకుతున్నాడు రాఘవయ్య. మసక చీకటి పడుతోంది.

బయలుదేరబోతుంటే ''వెళ్లిపోతున్నారా?'' గొంతు విని వెనక్కి తిరిగాడు.

''ఏమిటీ అదోలా వున్నారు?'' అన్నాడు వెంకట్రావు మెట్లమీద కూచుంటూ.

రాఘవయ్య మనసులో మాట దాచుకోదల్చుకోలేదు.

''ఏదో చిన్న ఉద్యోగంలో చేరిపోతే ఇంట్లో అంతా గౌరవంగా చూస్తారనిపిస్తోంది. అబ్బా... రిటైరయ్యాక ఇంట్లో వాళ్ళే పట్టించుకోరెందుకో?'' అన్నాడు ధ్వజస్తంభాన్ని చూస్తూ రాఘవయ్య.

వెంకటరావు ఫక్కున నవ్వాడు. రాఘవయ్య చిత్రంగా చూసాడు వెంకట్రావువైపు.

''ఇంకా ఏం చూసారు మన ఇబ్బందులు?'' నవ్వాడు.

''కోడలు ఆఫీసునుంచి ఫోను చేస్తుంది 'మామగారూ! పిల్లాడికి పాలు కలిపి పట్టేయండి ప్లీజ్. నేను ఆఫీసులో పార్టీకి వుండాలి. రావడం ఆలస్యమవుతుంది అంటుంది.''


''మీ ఆవిడ'' నసిగాడు రాఘవయ్య.

''ఆవిడ అమెరికాలో కూతురి పురిటికి వెళ్లిందిలెండి'' అన్నాడు.

వెంకట్రావు కూడా మనసువిప్పి మాట్లాడాలనుకున్నాడు.

''మా ఆవిడ 'మీరు ఉండండి. ఆ కూరలొస్తే కొనండి. బెండకాయలు లేతవి కొనండి. నేను పిన్నిగారితో ఎగ్జిబిషన్‌కి వెళ్లొస్తా'' అని చెప్పి రాత్రి పది దాటాక బొమ్మలు, పూసలు, అప్పడాలు కొనుక్కొస్తుంది'' అన్నాడు.

రాఘవయ్య సీరియస్‌గా ఏదో ఆలోచిస్తున్నాడు.



వెంకట్రావు ఏదో ఆలోచిస్తున్నాడు.

ఇద్దరి మనసులో ఒకటే ఆలోచన. ఇంట గెలవాలి?


''ఇదిగో దీనికేదో ఒక ఉపాయం మనమే ఆలోచించాలి. లేకపోతే మనని ఇంటి కాపలాకి వాడుకుంటారు మనవాళ్ళు'' అన్నాడు వెంకట్రావు.

''పైగా 'మీకు తెలియదు. మీరు ఊరుకోండి. మీకు తొందరేముంది? మీరు ఇంట్లో ఉండండి. పాలు పోయించుకోండి. నేను సినిమాకు వెళ్ళివస్తా' అంటుంది ఆవిడ. ఆవిడని చూసి కోడలు. అబ్బెబ్బే ఆలోచించాల్సిన విషయమే.''

వెంకట్రావు, రాఘవయ్య ఆ గుడి మెట్లమీద చాలాసేపు కూర్చుని మాట్లాడుకున్నారు. చాలా పొద్దుపోయింది.

రాఘవయ్య గేటు తీసుకుని లోపలకు వస్తుంటే ''ఇంతసేపేమిటి? ఎక్కడికెళ్లారు?'' అంది రాజ్యం గుమ్మంలో భర్తకోసం ఎదురుచూస్తూ నిలబడి.

''ఏం నీకు చెప్పాలా? మగాడికి సవాలక్ష పనులుంటాయి. మగాడు తిరక్క చెడ్డాడని...'' ఇలా అంటూనే గబగబా లోపలికెళ్లిపోయాడు.



## స్వలింగ వివాహానికి ప్రభుత్వ అనుమతి

41 ఏళ్ళ క్యాథలిన్ పాటర్సన్, 29 ఏళ్ళ కరోలిన్ కొన్రాడ్ ఐదేళ్ళ దాంపత్య జీవితాన్ని గుర్తిస్తూ అమెరికన్ ప్రభుత్వం హక్కు పత్రాలను ఈమధ్య అందజేసింది. స్వలింగ వివాహానికి అనుమతి ఇచ్చిన మొదటి పట్టణంగా బ్రాటల్‌బోర్ రికార్డులకెక్కింది. తొలుత ఈ 'వధూవధువు'ల చర్యపై వెర్మాంట్ సుప్రీంకోర్టులో తీవ్రస్థాయిలో వాదోపవాదాలు సాగాయి. 'గే' లెస్బియన్ జంటలు ప్రభుత్వపరంగా లభించే దాదాపు 300 సదుపాయాలకు అర్హులేనంటూ న్యాయస్థానం తీర్పు చెప్పడంతో కొన్రాడ్, పాటర్సన్ జంట ఊపిరి పీల్చుకుంది. స్వలింగ వివాహాలకు చట్టబద్ధత బదులు 'సివిల్ యూనియన్' వ్యవస్థను ఏర్పాటుచేసి ఈ జంటలకు హక్కులు ఇవ్వడం మంచిదన్న సూచన మేరకు వీరికి ఆ లైసెన్స్ లభించింది.

## 60 ఏళ్లొచ్చినా పిల్లల్ని కొచ్చు!

వయసు ముదిరాక గర్భధారణ ప్రమాదాలు తెచ్చి పెడుతుందని డాక్టర్లు హెచ్చరించే విషయం అందరికీ తెలిసిందే. మహిళల్లో మెనోపాజ్ దశను వాయిదావేసి వాళ్ళు 50-60 ఏళ్ళ వయసులో కూడా సంతానోత్పత్తి చేయగలిగేలా ఒక పిల్‌ను రూపొందించేందుకు మాంట్రియల్ శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. మెక్‌గిల్ యూనివర్శిటీలో దీనికి సంబంధించిన పరిశోధన సాగుతోంది. ఈ పిల్ స్త్రీ విడుదల చేసే అండం పూర్తిగా మెచ్యూర్ కాకుండా ఆపుతుంది. దీని వల్ల గర్భధారణ ఆలస్యమవడమే కాదు, సహజంగా ఉండే సమయం కంటే ఎక్కువ కాలం అండం చురుగ్గా వుంటుంది.

- పల్లవి

రాజ్యం నవ్వి ఊరుకుంది.

● ● ●

తెల్లవారింది. రాఘవరావు పేపరు చూడ్డం అయిపోగానే గబగబా నీళ్ళగదిలోకెళ్లాడు.

''అదేమిటండీ వాడికి స్కూలుకి టైమవుతోంటే మీకేం తొందర?'' గది బయటనుండి అంది రాజ్యం.

''మెట్ల దగ్గర రెండు చెంబులు పోసి పంపించండి'' రాఘవయ్య గదిలోంచే అరిచాడు.

ఆ రోజునుంచి ఇంట్లో ఎవరికి పనులున్నా ముందు నీళ్ళగదిలోకి వెళ్లి స్నానం చేయడం, ఇంట్లో ఎన్ని పనులున్నా పదిన్నర అయ్యేసరికి భోజనం చేయడం అలవాటుగా చేయడం మొదలుపెట్టాడు రాఘవయ్య.

''ఈ ఎండలో ఎక్కడికి?'' అంది భార్య బూట్లు వేసుకుని బయటకు వెడుతున్న భర్తతో.

మాట్లాడకుండా గబగబా బయటకి వెళ్లిపోయాడు రాఘవయ్య. వీధి చివర కిళ్లీకొట్టు దగ్గర నుంచున్న వెంకట్రావుతో కలిసి నడుస్తున్నాడు.

స్నేహితులిద్దరూ కబుర్లు చెప్పుకుంటూ వెళ్లి థియేటర్ దగ్గర ఆగారు.

''ఎలా వుంది ఇంట్లో?'' అన్నాడు వెంకట్రావు.

''మన ఉపాయం బాగా పనిచేసింది. ముందుగా స్నానం, ముందుగా భోజనం...ఇంట్లో అంతా నాకు ఆలస్యమైపోతోందని, నాకు కోపం వస్తుందని భయపడుతూ చకచకా నాకు కావాల్సినవన్నీ సమకూరుస్తున్నారనుకో'' అన్నాడు తృప్తిగా.

''నా విషయం అంతే, మా ఆవిడ అమెరికా నుంచి వచ్చేసింది. ఇవాళ ఇలా వస్తుంటే ఎక్కడికీ అంది మా ఆవిడ. 'నేర్చుకుంటున్నానుకో, నీకనవసరం' అన్నా'' అని చెప్పి తృప్తిగా నవ్వాడు వెంకట్రావు.

రోజులు గడుస్తున్నాయి. ఏదో పని పెట్టుకుని బయటకి టైమ్ ప్రకారం వెళ్లిపోతున్న భర్తని చూస్తుంటే ఏమీ అర్థం కావడంలేదు రాజ్యానికి, కోడలు సుమిత్రకి.

ఆ సాయంత్రం అత్తాకోడలు కూడబలుక్కున్నారు. చిన్న కొడుకుతో గుసగుసలు చెప్పింది రాజ్యం.

● ● ●

''తాతయ్యా! ఈ ఇంగ్లీషు హోంవర్క్ చేయించవా'' పుస్తకాల సంచీ మోసుకొచ్చాడు చింటూ.

''నాకు టైంలేదు. మీఅమ్మచేత చేయించుకో'' అన్నాడు ఫ్యానువంక చూస్తూ రాఘవయ్య.

''అమ్మకి డోకులు, జ్వరం. అందుకే ... వుకోమంది'' అన్నాడు చింటూ బిక్కమొ...

''నాకు రాదురా ఆ హోంవర్కులు ... చడం.''

రాఘవయ్య ఈ మాట అనడం ఆల... ల్నుంచి వచ్చింది రాజ్యం.

''ఆ పసివాడికి ఇంక వారంరోజులున్నాయ... క్షలు. కాస్త నాలుగక్షరం ముక్కలు చెప్పండి. ... మాహాళ్లకి, లైబ్రరీలకి వెళ్లి ఏం కూర్చుంటా...'' అంది రాజ్యం వచ్చే నవ్వును చీర కొంగుతో అ... పెట్టి ఆపుతూ.

అంటే?

తన ప్రతి అడుగు కనిపెట్టే సిఐడీలను పెట్టిందన్న మాట.

రాఘవయ్యకి కూడా తమాషాగా అనిపించింది. చిన్నకొడుకు తను ఎక్కడికి వెడుతున్నాడో కనిపెడుతున్నాడన్నమాట. ఒకసారి లైబ్రరీలోకి వెడుతుంటే దూరంగా స్కూటర్ ఆపింది వీడేనన్నమాట!

రాఘవయ్య ఆ పసివాడికేసి చూసాడు.

కర్టెన్ వెనక దాగిన కోడలివంక చూసాడు. గుమ్మంలో తన గదిలో కూచున్న భార్యవంక చూసాడు.

నిజమే! రిటైరైపోయి హాయిగా ఇంట్లో మనవలతో, కొడుకు కోడలితో, భార్యతో సంతోషంగా కాలక్షేపం చేయక చిన్నపిల్లాడిలా తన పట్టుదల ఏమిటీ?

''ఒక్క మాట వినండి. అందరికన్నా రోజూ మీరే ముందు స్నానం, ముందు భోజనం, ముందు నిద్ర. సరేనా. అన్నీ మీకే ముందు. ఆ లైబ్రరీలో కూర్చుని నిద్ర పోవడం ఏమిటి? మీ బెడ్‌రూమ్‌లో హాయిగా నిద్రపోండి'' రాజ్యం కిలకిలా నవ్వింది. కర్టెన్ వెనుక నుంచి కోడలు గలగలా నవ్వింది,.

''తాతయ్య! చెప్పు, నాకు టైమయిపోతోంది. ఇంకా బోల్డు హోంవర్కు'' చింటూ మాటలకి కళ్లల్లో కదిలిన నీటి పొరని ఆపుకున్నాడు రాఘవయ్య.

● ● ●

వెంకట్రావుని గుమ్మంలో చూసి వెంటనే అన్నాడు ''కొద్దిరోజులు ఎక్కడికీ రాలేను. మనవడికి పరీక్షలు. మా కోడలు నన్ను మళ్లా తాతని చేస్తోంది'' రాఘవయ్య ముఖంలో ఆనందం తాండవిస్తోంది.

''ఆమాటే చెప్పడానికొచ్చాను. నేనూ ఇంక రాలేను. మా అమ్మాయి, మనవడు అమెరికా నుంచి వచ్చారు. అచ్చం మనవడు నా పోలికే. ఒక్కసారి వీలు చూసుకుని రండి'' వెంకట్రావు గొంతులో సంతోషం మారుమ్రోగింది.

రిటైర్‌మెంట్ ఎంత హాయిగా వుందో అని ఇద్దరూ ఒకే క్షణంలో మనసులో అనుకుంటుంటే ''తాతయ్యా! ఈ లెక్క చెప్పు'' అంటూ పెన్సిల్ నోట్లో పెట్టుకు పక్కన నిలబడ్డాడు చింటూ.

★

